తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
03 ఏప్రిల్ 2025
పేజీలు : 08

# కన్నీటి సంద్రమైన కడవెండి

## ముగిసిన మావోయిస్టు నేత రేణుక అంత్యక్రియలు



- విప్లవ గీతాలతో మార్మోగిన కడవెండి
- ఎర్రని జెండాలతో ఎరుపెక్కిన విప్లవాల గడ్డ
- ప్రముఖుల నివాళులు

పాలకుర్తి/దేవరుప్పుల. ఏప్రిల్ 02 (జనంసాక్షి) 35 ఏళ్ల ఉద్యమ జీవితం... ఆదివాసి గిరిజనుల హక్కుల కోసం అసువులు బాసిన అరుణతార గుమ్మడవెల్లి రేణుక అలియాస్ చేతు, అలియాస్ సరస్వతి, అంత్యక్రియలు ముగిశాయి. చత్తీస్ గడ్ అడవుల్లో ఎన్కౌంటర్లో మృత్యువాత పడిన గుమ్మడవెల్లి రేణుక అంత్యక్రియలు స్వగ్రామమైన జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం కడవెండి గ్రామం లో బుధవారం అశేష జన వాహిని విప్లవ నినాదాల నడుమ ముగిసాయి.



వార్త మెయిన్ 1లో

## మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీ లేని రుణాల మంజూరు

- పదిమందికి ఉపయోగపడే విధంగా ఎదిగిన స్వయం సహాయక సంఘాలు
- మహిళల చేతిలో డబ్బు ఉంటే కుటుంబం గ్రామం బాగుపడుతుంది
- వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ములుగు బ్యూరో,ఏప్రిల్02(జనం సాక్షి): మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నదని,నేడు స్వయం సహాయక సంఘాలు 10మందికి సహాయపడే విధంగా ఎదిగాయని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి ఇంట్లోని మహిళా చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామం బాగుంటుందని అభిప్రాయపడ్డారు.బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే నిర్వహించిన సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ, డిఆర్డిఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగే ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ఫ్ సీఈఓ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇప్పటివరకు 250వందల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని, రాష్ట్రంలో 67లక్షల మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు ఉన్నారని తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం పది రూపాయల పొదుపుతో ఏర్పడిన స్వయం సహాయక బృందాలు నేడు క్రమ శిక్షణతో మెలుగుతూ కోట్లాది రూపాయలను పొదుపు చేసుకొని అవసరాల కోసం వాడుకుంటు, పది మందికి ఉపాధి కల్పన కోసం తీసుకున్న రుణాలకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక స్వాలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని,వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మహిళల పేరుపైనే అందించడం జరుగుతుందని తెలిపారు.ఇంట్లో నీ ప్రతి మహిళ చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబానికి ఎంతగానో దోహద పడతాయని,గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారడంతో రామప్ప, లక్నవరం, భోగత జలపాతం, సమ్మక్క సారలమ్మ జాతర, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లాంటి ప్రాంతాలలో మహిళలు పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించిందని దీంతో మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలంతా ఒకే జాతి అని, 15సంవత్సరాలు నిండిన యువతులను సంఘాలలో చేర్పించిన పక్షంలో వారు సైతం ఆర్థికంగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ మహిళ సైతం కన్నీరు పెట్టకుండా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడిలా మహిళలకు చేయూత అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని కోరారు.అనంతరం మంత్రి సీతక్క మహిళ సంఘాలకు చెక్కులను మిగతా 2లో..

## ముంచుకొస్తున్న నీటి ఎద్దడి!

- ఆదిలాబాద్ పట్టణంలో పలు కాలనీల్లో నీటి ఎద్దడి
- ఎండి పోతున్న బోరు బావులు
- బిల్డింగులే తప్ప ఇంకుడు గుంతలు ఎక్కడ?



ఆదిలాబాద్ పట్టణంలో వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ ఇంట్లోని ఇంకుడు గుంత

*ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) : ఎండాకాలం వచ్చిందంటే చాలు ప్రధానంగా అందరికి అందుబాటులో ఉండాల్సింది మంచి నీరు ఆ నీరే లేకపోతే తాగునీటికి తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుంది. ఇప్పుడు పట్టణ ప్రజలు అవే ఇబ్బందులు ఎదుర్కోవల్సిన పరిస్థితి వచ్చింది. వీటికి ప్రధాన కారణం ఇంటింటికీ ఇంకుడు గుంతలు లేక పోవడమే ప్రధాన కారణం. పట్టణ నీటి ఎద్దడిపై జనంసాక్షి అందిస్తున్న ప్రత్యేక కథనం..*

ఆదిలాబాద్ జిల్లా అడవుల జిల్లా అన్ని సహజ వనరులు కలిగిన జిల్లా అందులో నీరు ఒకటి పుష్కలంగా వాగులు, చెరువులు కలిగిన జిల్లా కానీ ఇప్పుడు వాగుల్లో చెరువుల్లో నీరు పూర్తిగా ఎండి పోయి ఎండ మావులుగా కనిపిస్తున్నాయి. దీంతో త్రాగు నీటికి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా పట్టణంలో నీటి ఎద్దడి నెలకొంది. తాగేందుకు మంచి నీరు దొరక్క ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో మొత్తం 49 వార్డులు ఉన్నాయి. పట్టణ ప్రజల దాహార్తినీ తీర్చేందుకు లాండ సాంగీ గ్రామ శివారులో ఉన్న వాగు జీవన జల దారగ బావిస్తున్న వాగు వద్ద ఏర్పాటు చేసిన పంప్ హౌస్ నుంచి ప్రతీ రోజు వేల క్యూ సెక్కుల నీరు పట్టణానికి సరఫరా అవుతుంది. కానీ ఎండాకాలం కారణంగా ఇప్పుడు ఆ వాగు నీటి ఊటలు తగ్గి పోవడం వల్ల త్రాగు నీటికి ఆటంకం ఏర్పడింది. దీంతో ముఖ్యంగా కే ఆర్ కే, పిట్టలవాడ, క్రాంతి నగర్, ద్వారకా నగర్, భగత్ సింగ్ నగర్, ఓల్డ్ హౌసింగ్ బోర్డు, ఇలా చెప్పు కుంటూ పోతే 15 వార్డుల వరకు ఇప్పుడు త్రాగు నీటి సమస్య వచ్చి పడింది. మరోవైపు ఇంటిలో బోరు బావులు పూర్తిగా అడుగంటి పోయాయి. మున్సిపాలిటి నుంచి వచ్చే కుళాయి నీరు రెండు రోజులకు ఒకసారి మాత్రమే వస్తుండడం వల్ల నీటికి కట కట ఏర్పడింది. ఎండాకాలం వచ్చిన ప్రతీ సంవత్సరం పట్టణంలో ప్రజలు మంచి నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో ప్రజలు తాగునీరు దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని వెంటనే నీటి ఎద్దడిని నివారించాలని పట్టణంలోని ఇటీవల కొంతమంది మాజీ కౌన్సిలర్ల ఆద్వర్యంలో మున్సిపల్ కమీషనర్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్ సైతం కొద్ది రోజుల క్రితం లాండ సాంగి గ్రామ శివారు వాగులో ఏర్పాటు చేసిన పంప్ హౌస్ వద్దకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. మార్చి మొదటి వారంలోనే నీటిఎద్దడి ఇంత తీవ్రంగా ఉందంటే వచ్చే ఏప్రిల్, మే, జూన్ మాసాలలో మంచి నీటి సమస్య ఎంత ముప్పు పొంచి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

### బిల్డింగులే తప్ప ఇంకుడు గుంతలు ఎక్కడ?

పట్టణంలో ఇప్పుడు ఎటూ మిగతా 2లో..

# ముంచుకొస్తున్న నీటి ఎద్దడి!

చూసిన పెద్ద పెద్ద భారీ భవంతులు దర్శనం ఇస్తున్నాయి. కానీ ఏ ఇంట్లో కూడ ఇంకుడు గుంతలు ఎక్కడ కనిపించడం లేదు. ఏవో కొన్ని ఇండ్లలో తప్ప. ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు లేక పోవడం కారణంగా వర్షపు నీరు వృధాగా పోవడమే కాకుండా భూమిలో నీరు ఇంక కుండా భూగర్భంలో నీటి శాతం తగ్గిపోయి బోరు బావులు పూర్తిగా అడుగంటి ఎండిపోతున్నాయి. అదే ఇంకుడు గుంత ఉంటే వర్షం పడ్డ నీరు ఆ ఇంకుడు గుంతలో పడి నీరు నిలువ ఉండి బోరు బావులకు ఆ నీరు చేరే విదంగా ఉపయోగ పడుతుంది. ఇంకా భవిష్యత్తులో నీరు ఎండి పోకుండా సహాయ పడుతుంది.

**ప్రతీ ఇంటికి ఇంకుడు గుంతలు అవసరం : భూగర్భ గనుల శాఖ జిల్లా అధికారి శ్రీ వల్లి**

ఇంకుడు గుంతలు లేని కారణంగా ఇంటి ఆవరణ భూమిలో నీటి నిలువలు తగ్గి పోయి బోరు బావులు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉంది. అదే ఇంటి ముంగిట ఇంకుడు గుంతను నిర్మించుకుంటే మంచి నీటి సమస్య తలెత్తదు. వర్షం ద్వారా పడ్డ నీరును వృధాగా పోనివ్వ కుండా ఆ నీటిని నేరుగా ఇంకుడు గుంతలో చేరే విధంగా చూడాలి. అలా ఇంకుడు గుంతలో చేరిన నీరు భూమిలో అలాగే నిలువ ఉండి బోరు భావులకు నీటి శాతాన్ని అందించే విధంగా ఉపయోగ పడుతుంది. నీటి సమస్య తలెత్త కుండా రీచార్జ్ లాగ ఉపయోగ పడుతుంది. కావున ప్రతీ ఒక్కరూ తమ ఇంటి ముందు తప్పకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసు కోవాల్సిన అవసరం ఉంది.

## పేదలకు సన్నబియ్యం కల నెరవేరింది



**పెంచికల్‌పేట్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం ను, పెంచికల్ పేట్ మండలంలోని, లోడ్పల్లిలో సబ్ కలెక్టర్, శ్రద్ద శుక్లా, బుధవారం రోజున నేరుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. తెల్లరేషన్ కల్గిన ప్రతి పేద ప్రజలకు ఈ సన్నబియ్యాన్ని పంపిణీ చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమకు ఆదేశాలను జరిచేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ. కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి, శ్రీధర్, డీలర్, బాబురావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీ లేని రుణాల మంజూరు

అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు పిడి, ఎంపిడిఓ, డిపిఎం,మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమలో కూడిన జీవితం గడపాలి



- **బలరాం జాదవ్**

**నేరడిగొండ, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** నూతన దాంపత్య జీవితం ప్రారంబిస్తున్న వధూ వరులకు శుభాకాంక్షలు తెలిపి ప్రేమలో కూడిన జీవితం గడపాలని తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు. బుధవారం రోజున ఇచ్చోడ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో జరిగిన సామూహిక వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాధవ్, భాజపా జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం లు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బలరాం జాదవ్ మాట్లాడుతూ ఇలాంటి సామూహిక వివాహా కార్యక్రమాలు సమాజంలో సౌభాగ్యం పెంచుతాయని అన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం

**భూపాలపల్లి ఏప్రిల్ 2 (జనం సాక్షి):** భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో సన్నబియ్యం పంపిణీ చేసిన జిల్లా ఆర్టిఏ మెంబర్ రాంచంద్రయ్య , అంబాల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ తోట సంతోష్ , సివిల్ సప్లయి అధికారులు, రెవెన్యూ అధికారులు,ప్రజలు గ్రామ స్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,యూత్ నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

- **డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావ్**



నిర్మల్ బ్యూరో, ఏప్రిల్ 02 (జనంసాక్షి) : భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని డిసిసి అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ మండలం లోని రత్నాపూర్ కాండ్లి, లక్ష్మణచందా మండలం తిరిపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి బాపూజీ, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకుందామని గ్రామ ప్రజలచే ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కరపత్రాలను పంపిణీ చేశారు , రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట వేణుగోపాల్ ,ఓడ్నాల రాజేశ్వర్,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ,కార్యక్రమ మండల ఇంచార్జ్ నాయకులు బొజ్జారం పెటెల్,మాజీ ఎంపీపీ కొరిపెల్లి రామేశ్వర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కొంద్రు రాంరెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ గాండ్ల విలాస్ ,బందిశీల సాగర్ ,తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా విజయవంతం

- **జిల్లా విద్యాశాఖాధికారి పి.రామారావు**



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్02, (జనంసాక్షి) :** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయని జిల్లావిద్యా శాఖాధికారి పి. రామారావు తెలిపారు. బుధవారం తానూర్ మండలం లోని భోసి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్నీ సందర్శించారు. చివరి పరీక్ష సాంఘిక శాస్త్ర విషయ పరీక్షత దీనితో జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ఎలాంటి పొరపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందుకు సహకరించిన అందరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సాంఘిక శాస్త్ర విషయ పరీక్షలో రెగ్యులర్ విద్యార్థులు 9129 కు గాను 9117 మంది హాజరయ్యారని , 12 మంది గైర్హాజరు అయ్యారని ఆయన తెలిపారు. కేంద్రాలలో గదులన్నీ తిరిగి అక్కడి సీఎస్, డీవోలకు పలు సూచనలు చేశారు. కాపీయింగ్ జరుగకుండా అందరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ నుండి సరియైన సెట్ ప్రశ్నాపత్రాలను తీసుకోవాలని, అదేవిధంగా జాగ్రత్తగా జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్ లో సరియైన విధంగా పోస్ట్ చేయాలని సూచించారు. ప్రశాంతంగా పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి ని వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయన వెంట విద్యాశాఖ సమన్వయ కర్త లింబాద్రి, ముఖ్య పర్యవేక్షకులు , శాఖాధికారి పాల్గొన్నారు.

## ఉద్యానవన నర్సరీ వేలం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 2, (జనంసాక్షి) :** బెల్లంపల్లి మండలం కన్నాల ఉద్యానవన నర్సరీని బుధవారం వేలం వేసినట్లు ఉద్యానవన అధికారి అర్చన తెలిపారు. మామిడి చెట్ల వేలం బాబా దక్కించుకోగా, సరుగుడు చెట్ల వేలం శ్రీనివాస్ దక్కించుకున్నారు. సరుగుడు చెట్ల వేలం సర్కారు పాట 85 వేలకు గాను శ్రీనివాస్ 203000/-, రూపాయలకు దక్కించుకున్నారు. మామిడి తోట వేలంలో బాబా 53 వేలకు పాడి దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి అనిత, మండల ఉద్యానవన అధికారులు అర్చన, తిరుపతి, మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్, ఔత్సహికులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్‌ఎస్ నాయకులు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 2(జనం సాక్షి):** మృతుడి కుటుంబాన్ని బిఆర్ ఎస్ నాయకులు బుధవారం పరామర్శించారు. మండలంలో ఖాదర్ పేట గ్రామానికి చెందిన కేశపాక నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. అతని కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతం మహేందర్, అమీనాబాద్ సొసైటీ వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, మాజీ వార్డు సభ్యులు ఎరుకల రాజ్ కుమార్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పెండ్లి రాజశేఖర్, నాయకులు సింగిరెడ్డి ప్రతాప్, గూడ కుమారస్వామి, కూస శ్రీను, సింగిరెడ్డి రాజ్ కుమార్, కూస రాజు, కూస మదు,తదితరులు పాల్గొన్నారు.

## బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**
- **జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు..**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, ఆయన ఆశయసాధనలో ప్రతిఒక్కరు పయనించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు. కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న అప్పట్లో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ, టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి కంకటి రాజవీరు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్, మాజీ కౌన్సిలర్లు ముంజాల రవీందర్, పానుగంటి శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా నాయకులు కొండపాక సాంబయ్య, తాటి అశోక్, పులి వేణు, పెరుమాండ్ల తిరుపతి, ముత్యాల రాజబాబు, గండి చిరంజీవి, పాలకుర్తి మధు, జగన్, పంజాల నగేష్, శ్రీధర్, ఏరుకొండ విజేందర్, గుర్రం సంపత్, గట్టు రవీందర్, నరేందర్ పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు తరలిరావాలి

◆ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు తరలి రావాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,అభిమానులకు,ప్రజలకు పిలుపునిచ్చారు.బుధవారం హనుమకొండలోని వారి నివాసంలో నియోజకవర్గంలోని పరకాల మున్సిపాలిటీ,పరకాల, నడికూడా,ఆత్మకూరు, దామెర,గీసుగొండ,సంగేమ్ మండలాల జి డబ్ల్యు ఎంసి పరిధిలోని 15, 16,17 డివిజన్లలోని సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను మోసం చేసింది.నేడు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు తిరిగలేని పరిస్థితుల్లో ఉన్నారు. 15 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతకు బయపడే స్థానిక సంస్థ ఎన్నికలకు పోవడంలేదు.స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ మరికొంత కాలం ఓపిగ్గా ఉండాలి.సమన్వయంతో ఉండాలి.కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలపాలి.పార్టీ బలోపేతం కోసం పనిచేసే ప్రతికార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది. ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదు.ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం..ప్రజలకు అండగా ఉంటాం.ఈ నెల 27న ఎల్కతుర్తి శివారులో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో నియోజకవర్గం నుండి తరలి వెళ్దామన్నారు.రేపటి నుండి ఆయా మండలాల సమన్వయ కమిటీ సభ్యులు గ్రామాలలోకి వెళ్లి సమావేశాలు నిర్వహించాలి.ఏ గ్రామం నుండి ఎంతమంది పార్టీ శ్రేణులు సభకు వస్తున్నారో,కావాల్సిన వాహనాలు ఎన్నో జాబితా సిద్ధం చేసి ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ,పరకాల,నడికూడా,ఆత్మకూరు,దామెర,గీసుగొండ,సంగేమ్ మండలాల మరియు జి డబ్ల్యూ ఎంసి పరిధిలోని 15,16,17 డివిజన్ల సమన్వయ కమిటీ సభ్యులు,మండల అదేకాశులు,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**పరకాల, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** పరకాల పట్టణ 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పబ్బ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాల ఎంఆర్ఓ ముఖ్య అతిథిగా పాల్గొని సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం రోజున లాంఛనంగా ప్రారంభించారు.పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసంఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ ప్రతిష్టాత్మకంగా చెప్పట్టిన రేషన్ షాప్‌ల వద్ద సన్నబియ్యం పంపిణీ కార్యకరమం భాగంగా వారి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**పరకాల, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** పరకాల పట్టణ 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పబ్బ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాల ఎంఆర్ఓ ముఖ్య అతిథిగా పాల్గొని సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం రోజున లాంఛనంగా ప్రారంభించారు.పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ ప్రతిష్టాత్మకంగా చెప్పట్టిన రేషన్ షాప్‌ల వద్ద సన్నబియ్యం పంపిణీ కార్యకరమం భాగంగా వారి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కంకణం కట్టుకుందాం

◆ 01) పాదయాత్ర నిర్వహిస్తున్న ఎర్రబెల్లి స్వర్ణ ◆ 02) సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియన్ రాజ్యాంగ పరిరక్షణకై వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాదయాత్రను చేశారు. బుధవారం మండల కేంద్రంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రల బాబు ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరింక్షణపై సమావేశంతో పాటుగా పాదయాత్రను నిర్వహించారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు, అదేవిధంగా నర్సం నర్సంపేట నియోజక వర్గం రాజ్యాంగ పరిరక్షణ కో ఆర్డినేటర్ కూచన రవళిరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మండల రాజ్యాంగ ఎరిరక్షణ కో ఆర్డినేటర్ రాజు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమం దేశమంతా చేపట్టామని ఆమె అన్నారు. ప్రతీ ఊరు, ప్రతిగడపకు బాపూజీ, జై భీమ్, చేసిన కృషి కనుమరుగవకుండా భవిష్యత్తు తరాలు గుర్తుంచుకునే విదంగా ఈ పాదయాత్రను చేపడుతున్నామని ఆమె అన్నారు. స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితం ప్రతి ఊరు, ప్రతీగడపకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ పాదయాత్ర కార్యక్రమం చేపట్టామని నర్సంపేట నియోజకవర్గ రాజ్యాంగ పరిరక్షణ కోఆర్డినేటర్ కూచన రవళి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హింగే రామారావు, దంజ్య నాయక్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్ రెడ్డి,ఒలిగే నర్సింగరావ్, క్లస్టర్ ఇంచార్జిలు చుక్కా రమేష్, హింగోలి రాజేశ్వర్ రావ్, రాము,ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి,రొట్టె రమేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాదాసి సాంబయ్య, ఎస్ టీ, బీసీ సెల్ అధ్యక్షులు,మండల పార్టీ ఉపాధ్యక్షులు లోనే శ్రీని వాస్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు వెండి సక్కుబాయి, జిల్లా పార్టీ మహిళా కో ఆర్డినేటర్ కోతి మమత, మండల ఉపాధ్యక్షురాలు మునుకుంట్ల సుజాత,తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీ లు, సొసైటీ ఛైర్మెన్లు,డైరెక్టర్లు, వరంగల్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్,నర్సంపేట బ్లాక్ యూత్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ ,మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ బి.రవి



**మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 02(జనంసాక్షి):** జిల్లాకు నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా వచ్చిన డాక్టర్ బి రవి బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను ఐ.డి.ఓ.సిలోని కలెక్టర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాను అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో ముందంజలో ఉండే విధంగా చూడాలన్నారు. అనంతరం జిల్లా వైద్యాధికారి స్థానిక సంస్థలు అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీర బ్రహ్మచారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు, మాస్ మీడియా సెక్షన్ అధికారులు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ ఆఫీస్ సిబ్బంది, ఎన్‌హెచ్ఎం సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి,డాక్టర్ ప్రమీల,డాక్టర్ నాగేశ్వరరావు,డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్,శ్రవణ్ కుమార్, డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, జిల్లా టీఎన్జీవోల అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి కొప్పు ప్రసాద్, కె.వి.రాజు,పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నీటి ఇబ్బందులు కలుగ కుండా చర్యలు చేపట్టండి

◆ కడిపికొండ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో వాల్వ్ ను తనిఖీ చేసిన మేయర్

◆ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ లో క్షేత్ర స్థాయి లో పరిశీలించిన నగర మేయర్ గుండు సుధారాణి









**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 2(జనంసాక్షి):** ప్రజలకు నీటి ఇబ్బందులు కలుగ కుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.నగరంలో నీటి సరఫరా తీరును పరిశీలించే క్రమంలో మేయర్ బుధవారం నగర పరిధి లోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ తో పాటు ధర్మ సాగర్ నుండి 1000 ఏంఎల్‌డి డయా పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా జరిగే వాల్వ్ ను కడిపికొండ రాజీవ్ గృహ కల్ప ప్రాంతంలో మేయర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాంపూర్ ఖిలా వరంగల్ ప్రాంతంలో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు తన దృష్టికి రావడం జరిగిన నేపథ్యంలో కడిపికొండ ప్రాంతంలో వాల్వ్‌ను పరిశీలించడం జరిగిందని నీటి సరఫరాలో ఏర్పడ్డ అవాంతరాలకు గల కారణాలను అధికారులను మేయర్ అడిగి తెలుసుకొని మాట్లాడుతూ, హన్మకొండ వరంగల్ ప్రాంతాలకు నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా ఇరు ప్రాంతాలకు సమానంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని, లీకేజీల ద్వారా నీటి వృథా జరిగే అవకాశం ఉన్నందున ఎప్పటికపుడు అరికట్టి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా ఏ ఈలు నిత్యం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ నీటి సరఫరాలో ఏర్పడే సమస్యలను పరిష్కరించాలని డిఈలు వారి పని తీరును పర్యవేక్షించాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఈలు శ్రీనివాస్, రవికుమార్, సంతోష్ బాబు, మహేందర్, మాధవి లత, డిఈలు సారంగం, కార్తీక్ రెడ్డి,ఏ ఈ లు రామన్న, మొజామిల్, మేనక, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



**పర్వతగిరి ఏప్రిల్, 02 (జనంసాక్షి) :**పర్వతగిరి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పట్టాపురం ఏకాంతం గౌడు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం పండ్ల పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షులు రంగు జనార్ధన్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు రంగు కుమార్ స్వామి గౌడ్( దేవా), మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్ స్వామి గౌడ్, బూర శ్యామ్ గౌడ్, సొసైటీ అధ్యక్షులు పుల్లూరు సారయ్య గౌడ్, పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకటేశ్వర్లు గౌడ్, పుల్లూరి సతీష్ గౌడ్, ముంజ శ్రావణ్ గౌడ్, చిర్రా గణేషు ఊరుగొండ కుమార్ గౌడ్, రంగు సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

- ఈనెల 8వ తేదీన హైదరాబాదులో జరుగు ప్రజా ధర్నాను జయప్రదం చేయండి
- వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరించిన న్యూ డెమోక్రసీ నాయకులు

**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 2(జనంసాక్షి):** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ , రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లి సెంటర్లో ఉదయం 11 గంటలకు జరగు ప్రజా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఆ పార్టీ నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట మధ్యభారతంలో ఆదివాసి జాతి ప్రజలపై కేంద్ర రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు చేస్తున్న హత్యాకాండను నిలిపివేయాలని డిమాండ్ చేశారు . ఆదివాసీ ప్రజలు లిజల్ జంగిల్ జమీన్ ఇజ్జత్ అమరా హైలి అంటూ , అడవిని అడవిలోని సహజ సంపద ,ఖనిజ సంపద వనరులను కాపాడుకునేందుకు పోరాడుతున్నారని వారిపై బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రూర మారణ కాండను అమలు చేస్తున్నాయని ఆయన అన్నారు.ఆదివాసి గిరిజన ప్రజల హక్కుల రక్షణ కోసం రాజ్యాంగంలోని ఐదు ఆరు షెడ్యూల్లో చేసిన చట్టాలను మోడీ అమిత్ షా ప్రభుత్వం కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నదని ఆయన విమర్శించారు.ప్రత్యేకించి చత్తీస్‌గడ్ రాష్ట్రంలో ఆదివాసుల మీద పెద్ద ఎత్తున అణచివేత,నిర్బంధము, జాతిహననాన్ని కొనసాగిస్తున్నదని అంటూ ఈ హత్యాకాండ బహుళ జాతి సంస్థలకు ,దళారీ నిరంకుశ కార్పొరేట్ సంస్థలకుఅడవులను కట్టబెట్టెందుకైనని ఇది ఆదివాసి జాతి మనుగడకి ప్రమాదం అన్నారు.



2024 జనవరి నెల ప్రారంభం నుండి మొదలుపెట్టిన ఆపరేషన్ కగార్ నేటి వరకు వందలాది మంది ఆదివాసీలను అలాగే మావోయిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను ఎన్కౌంటర్‌ల పేరుతో చంపేస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్రంలోని బిజెపి కూటమి నేతృత్వంలో జరుగుతున్న ఈ మరణకాండపై అన్ని జాతీయ ప్రాంతీయ పార్టీలు గొంతు ఎత్తాలనే భావన నుండే ఆపరేషన్ కగార్ నిలుపుదల కోసం ఐక్య కార్యాచరణలి ఏర్పాటుకు ముందుగా ఈ , కార్యక్రమమును నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు.ఈ ధర్నాను జయప్రదం చేయుటకు వివిధ వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని, ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, బండి కోటేశ్వరరావు, బన్న నరసింగం, మన్నే కరుణాకర్, ఎండి అక్బర్, బండి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు సాయన్న సేవలు మరువలేనివి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి

**గణపురం, ఏప్రిల్ 02 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమకారుడు, దివంగత ముక్కెర సాయన్న గౌడ్ సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి అన్నారు. ముక్కెర సాయిలు గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల బీఆర్ఎస్ నాయకులు హాజరై సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 23 ఏండ్లు సాయన్న బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఇటు పార్టీ శ్రేణులు, అటు ప్రజల గుండెల్లో అలుపెరగని ఉద్యమ నాయకుడిగా తనదైన ముద్ర వేసున్నారన్నారు. భౌతికంగా సాయన్న మన మధ్య లేకపోయినా ఎప్పుడూ మన మనస్సులోనే ఉంటారని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయ



కులు బైరగాని కుమారస్వామి గౌడ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పొలసాని లక్ష్మీ నరసింహారావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, డాక్టర్ జన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, కట్ల శంకరయ్య, పులిగిల్ల సమ్మయ్య, బత్తిని శివ శంకర్ గౌడ్, తంగెళ్లపెల్లి వెంకట్ చారి, ఈర్ల రాజు, ఆలూరి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం

**గణపురం, ఏప్రిల్ 02 (జనంసాక్షి):** రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలో బుధవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ముందుగా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం పీఏసీఎస్ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలిలోని గాంధీ విగ్రహం వరకు పాదయాత్రగా చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం



కేవలం ఒక పుస్తకం కాదని, అంబేడ్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన అన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మంగపేట ఏప్రిల్ 02(జనంసాక్షి) :**మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలో మేర బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 16 మంది లబ్ధిదారులకు సుమారు 4 లక్షల 32 వేల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, అయ్యోరి యానయ్య, ముత్తినేని ఆదినారాయణ, పల్లికొండ యాదగిరి, కారుపోతుల నరసయ్య , చాద మల్లయ్య, తుడి భగవాన్ రెడ్డి, టీవీ హిదయతుల్లా, కొంకతి సాంబశివరావు, పెద్ది నరసింహారావు, మురుకుట్ల నరేందర్, చిన్నపల్లి రామాబాబు తదితరులు పాల్గొన్నారు.



# తాడిచర్లలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

- గౌండ్లపల్లిలో డిఎంఎఫ్టీ నిధులతో బోరు



**మల్హర్, ఏప్రిల్ 02(జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్లలోని గౌండ్లపల్లిలో మంచి నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను ఆదేశించారు. దీంతో మంజూరైన డిఎంఎఫ్టీ నిధులతో బుధవారం గౌండ్లపల్లిలో మంచినీటి ఎద్దడి నివారణకు బోరు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ శ్యామ్ సుందర్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దండు రమేష్, మాజీ ఎంపీటీసీ తిర్రి సమ్మయ్య, మాజీ వార్డ్ సభ్యులు కుంట సదానందం, నాయకులు రావుల ఆంజనేయులు, పల్లెర్ల మధు, గోపగాని రాజయ్య, చంద్రమౌళి, తిరుపతి, సత్యనారాయణ, మహిళా నాయకురాలు పల్లెర్ల కవిత మహిళలు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తులు చేసుకోవాలి



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 2(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం అర్హులైన యువతీ యువకుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. మీ సేవ దరఖాస్తుతో పాటుగా మండల పరిషత్ కార్యాలయంలో అందజేస్తున్న తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులో, దరఖాస్తుదారుని సంబంధిత వివరాలను రాసి, అట్టి దరఖాస్తు ఫామ్‌కు, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, కులం, ఆదాయం, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్‌లను జతచేసి ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని డాక్టర్ లెక్కల అరుంధతి తెలిపారు. ఇందులో భాగంగా మందపల్లి గ్రామానికి చెందిన రౌతు సాయిజగత్ ఎంపీడీవోకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు ఫారంను అందజేశారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



**శాయంపేట, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** బహుజన రాజ్యాధికార యోధుడు, మొగలుల దౌర్జన్యాలను ఎదిరించిన వీరుడు, తెలంగాణ ప్రాంత ఐకమత్యాన్ని కాపాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి పురస్కరించుకొని హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో గౌడ కులస్తులు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఒక కులానికో మతానికో కాకుండా తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాని కాపాడిన వీరుడని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై ఉండాలని కోరారు. ఆయన వర్ధంతిని, జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడక శ్రీనివాస్ గౌడ్, తడక ఈశ్వరయ్య గౌడ్, బుర్ర విజయ్ గౌడ్, మూల రాజు గౌడ్, తడక శ్రీనివాస్ గౌడ్, గట్టు శంకర్ గౌడ్, గట్టు దేవేందర్ గౌడ్, బొల్లెపల్లి బుచ్చన్న గౌడ్, కిరణ్ గౌడ్, శంకరయ్య గౌడ్, దేవేందర్ గౌడ్, మార్క శ్రీను, మార్క స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని మానుకోవాలి

- వన్యప్రాణులకు విద్యార్థులకు రక్షణ కరువు
- బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ



**శాయంపేట ,ఏప్రిల్ 2 (జనంసాక్షి):** భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో శాయంపేట మండల కేంద్ర0లో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిగ్గుండాలని ఏమాత్రం సిగ్గున్న వెంటనే హెచ్సీయూ భూములు అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇప్పుడు విద్యార్థుల యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడని రాబోయే కాలంలో విద్యార్థులు ప్రజల చేతుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మైలారం గ్రామం మాజీ సర్పంచ్ అరికెల్ల ప్రసాద్, కూతాటి రమేష్, బిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి ,బిఆర్ఎస్వి జిల్లా నాయకులు అరికిల్ల వెంకట్ ,తట్ల సాయి, ధైనంపల్లి రాజేష్, శశి, మెండు నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన నిర్మల్ జిల్లా కళాకారులు




**సారంగాపూర్, ఏప్రిల్ 2(జనంసాక్షి) :** సంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం నిర్మల్ జిల్లా ఇన్చార్జి కోలా వెంకటేష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాదనలో భాగంగా కళాకారులు కాళ్లకు గజ్జలు కట్టి భుజాన గొంగడి వేసుకొని కడుపులు మచ్చుకొని ఇల్లు వాకిలి వదిలి తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు ఉద్యమంలో పని చేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగ కళాకారుల పాత్ర ప్రముఖమైందని 550 ఉద్యోగాలు కేటాయించి అందులో అవినీతికి పాల్పడ్డారని కష్టపడ్డ నిజమైన ఉద్యమ కళాకారుల కేసీఆర్ ప్రభుత్వం అన్యాయం చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ గా ఉన్నప్పుడు గతంలో కళాకారులకు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిఒక్కరికి కళాకారులకు ఉద్యోగులు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అప్పుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఇప్పుడైనా ప్రజా పాలన ప్రభుత్వంలో ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. శాసనసభలో మాట్లాడిన సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మెదక్ ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి కి రాష్ట్ర సంఘం మరియు నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమ ధూంధాం కళాకారుల తరఫున కళాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నేదురి సాయిరాజ్ మహిళ అధ్యక్షురాలు డాగుల మమత ఉపాధ్యక్షులు కోరుట్ల రాజేశ్వర్(సిద్ధు) కార్యదర్శి బిరుకుల సురేష్ ప్రధాన కార్యదర్శి టేకులపల్లి దరువు భోజన్న సభ్యులు కొమ్మాజీ స్వామి ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీల్లా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

- తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్



**బెల్లంపల్లి, ఏప్రిల్ 2, (జనంసాక్షి) :** ప్రజలు సత్ప్రవర్తన మెలగాలని, రౌడీల్లా వ్యవహరిస్తే చర్యలు తప్పవని బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భార్య, అత్తనూ గాయపరిచిన కేసులో వ్యక్తిని అరెస్టు చేశారు. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అచ్చులాపూర్ గ్రామపంచాయతీ కొమ్ముగూడెం గ్రామానికి చెందిన దాగం మల్లేష్ అనే వ్యక్తి మద్యం మత్తులో భార్య, అత్తను గాయపరిచినందుకు మల్లేష్‌ను అరెస్టు చేశామన్నారు. గత నెల 16న దాగం మల్లేష్ మద్యం తాగి వచ్చి ఇంట్లో గొడవ పడుతుండగా భార్య లావణ్య, అత్త రాజు అడ్డుపడగా వారిని కబ్బిరి గరిటతో వారి తలపై బలంగా కొట్టి గాయపరిచాడని. బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బుధవారం మల్లేష్ ను అదుపులోకి తీసుకొని, విచారించి, అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచామన్నారు. ప్రతి ఒక్కరు ఎలాంటి గొడవలు పడకుండా సత్ప్రవర్తనతో మెలగాలని, రౌడీలగా వ్యవహరించి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని, రౌడీ షీట్ ఓపెన్ చేస్తామన్నారు.

# అక్రమ పశువుల వాహనాలను ఎలా విడిచిపెట్టారో చెప్పాలి



**నెరడిగొండ ఏప్రిల్2(జనంసాక్షి):** అక్రమంగా పశువులను తరలిస్తున్న నాల్గు ఐచర్,మూడు బొలెరో వాహనాలలో మూడు ఐచర్,రెండు బోలెరోలను ఏ చట్టం ప్రకారం విడిచిపెట్టారో నేరడిగొండ ఎస్సై, ఇచ్చోడ సీఐ సమాధానం చెప్పాలని గుడిహత్నూర్ మాజీ జడ్పిటిసి పతంగే బ్రహ్మానంద్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని పెద్ద హనుమాన్ ఆలయం వద్ద హిందూ సంఘాల నాయకులు విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఉదయం అక్రమంగా పశువులనుతరలిస్తున్నారని హిందూ సంఘాల నాయకులకు సమాచారం అందడంతో వారు స్థానిక ఎస్సైకు సమాచారం అందించినా వారు స్పందించకపోవడంతో, మండలంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద గస్తీ నిర్వహిస్తున్న పోలీసుల సహాయంతో అట్టి వాహనాలను ఆపడం జరిగిందని,అనంతరం ఎస్సైకి మరోమారు హిందూ సంఘాల నాయకులు ఫోన్ చేసిన స్పందించక పోవడంతో పోలీసులతో ఎస్సైకు సమాచారం అందించారు.కొంతసేపటి తర్వాత ఎస్సై రావడంతో ఆయనతో హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆ వాహనాలలో మోతాదుకు మించిన పశువులు ఉన్నాయని,తప్పుడు కాగితాలు ఉన్నాయని ఎస్సైకు ఫిర్యాదు చేసి అక్కడి నుండి వెళ్లిపోయారు. అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకున్న ఎస్సై తర్వాత వాటిని వదిలిపెట్టి రెండు రోజుల తర్వాత హిందూ యువకులపై తప్పుడు కేసులు బనాయించారని అన్నారు.ఏ రకంగా ఆ వాహనాలను విడిచిపెట్టారో ఎస్సై,సిఐలను అడిగితే మాటను దాటవేస్తున్నారే తప్ప జవాబు ఇవ్వడం లేదన్నారు.తప్పుడు కేసులు బనాయించి ఎవరి మెప్పు పొందాలని చూస్తున్నారని ప్రశ్నించారు.పోలీసు అధికారులకు నాలుగు రోజుల సమయం ఇస్తున్నామని ఏ విధంగా అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాలను విడిచిపెట్టారో చెప్పాలని లేనియెడల 4 రోజుల తర్వాత హిందూ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారిని దిగ్బంధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ హిందూ వాహిని హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ బిఆర్ఎస్ పార్టీలు తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి

- నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్



**బెల్లంపల్లి, ఏప్రిల్ 2, (జనంసాక్షి) :** ప్రభుత్వంపై బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్ సూచించారు. ప్రభుత్వ భూమిని హెచ్సీయూ భూమి అంటూ తప్పుడు ప్రచారం చేస్తూ, విద్యార్థులను రెచ్చగొట్టి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. ఐఎంజీ సంస్థకు చెందిన బిల్లి రావుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేటాయిస్తే, అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అట్టి కేటాయింపును నిలుపుదల చేశారని, ఇట్టి భూ కేటాయింపు నిలుపుదల ఐఎంజీ సంస్థ కోర్టును ఆశ్రయిస్తే కోర్టు ఆభూమి ప్రభుత్వానికే చెందుతుందని తీర్పు ఇచ్చిందన్నారు. అలాంటి భూమిని బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై విద్యార్థులను రెచ్చగొట్టి ప్రశాంత వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని అన్నారు. దీనికి తోడు బీజేపీ, బిఆర్ఎస్ సోషల్ మీడియా గ్రాఫిక్స్ ద్వారా అక్కడ వన్య ప్రాణులు ఉన్నాయని దుష్ప్రచారం చేస్తుందని, బిఆర్ఎస్, బీజేపీలకు ప్రశాంత తెలంగాణ నచ్చడం లేదని, అందుకే చిచ్చు పెట్టి పబ్బం గడుపు కోవాలనే దురాశతో ఉన్నాయని అన్నారు. కుహనా మేధావులు సైతం ఇట్టి సమస్యను భూతద్దంలో చూపెట్టి పెద్దదిగా భ్రమింప జేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు దూసుకు వెళ్తుంటే ప్రతిపక్షాలకు కంటగింపుగా మారిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు అనవసరపు రాద్ధాంతం మానుకోవాలని హెచ్చరించారు. లేకుంటే తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్, బీజేపీల ఉనికి లేకుండా చేస్తారని అన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్సీ దండే విఠల్

- పేదలకు సరైన సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం




**చింతలమానపల్లి, ఏప్రిల్ 2(జనంసాక్షి) :** మండల కేంద్రంలో బుధవారం రోజున సన్న బియ్యం పంపిణీ ప్రారంభించినఎమ్మెల్సీ దండే విఠల్ ఆయనమాట్లాడుతూ పేదవారికి సన్నబియ్యం భోజనం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించాం అని ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం.ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించాం. సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో పీడీ దత్తారం కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ సిద్దల దేవయ్య కౌటాల మండల మాజీ ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్ చింతలమానపల్లి మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య కౌటాల మండల చింతలమానపల్లి మండలం తహసిల్దార్లు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి

# బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఏప్రిల్ 2 బుధవారం నుండి శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు తొలక్కం, ఆరాగింపుతో ప్రారంభమయ్యాయి. బుధవారం రోజున ఆలయ ప్రధానఅర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించా రు.ఈసందర్భంగా ఆలయ ప్రధానఅర్చకుడు జీడికంటి వరుణాచార్యులు, ఆలయ చైర్మన్ పండగ భద్రయ్య మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏప్రిల్ 2న తొలక్కం, ఆరాగింపు, 3 న గురువారం సేవా కాలం, ఆరగింప ఆరాగింపు, 4న శుక్రవారం ఉదయం సేవా కాలం, ఆరగింపు, సాయంత్రం పరమపద ఉత్సవం, ఆరాగింపు, 5న శనివారం ఉదయం సుత్తిందాది, శాత్తుమర్రై,సాయంత్రం ద్వారతోరనపూజ,అగ్ని ప్రతిష్ట, 6న ఆదివారం నిత్య హెూమం,గరుడ ముద్దా, మధ్యా హ్నం 12 గంటలకు దేవుడు వెలసిన గుట్టపై శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. 7న సోమవారం సాయంత్రం దోపోత్సవం, 8న మంగళవారం నిత్య హెూమం, ప్రబోధిక ఆరగింపు, 9న బుధవారం నిత్య హెూమం, పూర్ణాహుతి, శ్రీ పుష్పయాగం, ఏకాంత సేవలు, మహాదాశీర్వాచనం, పండిత సన్మానం తో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని అన్నారు. నెల 6న జరుగు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆలయ డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

# బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం

- ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ కాంపల్లి శంకర్ జన్మదిన సందర్భంగా



**బెల్లంపల్లి, ఏప్రిల్ 2, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీ కేంద్రంగా నిర్వహిస్తున్న బాయిజమ్మ సాయి సనాతన ధర్మ ప్రచార ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణ శివారులోని కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద బుధవారం సాయంత్రం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ కాంపల్లి శంకర్ జన్మదిన సందర్భంగా ఈ చలివేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని వ్యవస్థాపకుడు డాక్టర్ కాంపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ ప్రారంభించి ఐదేళ్లు అవుతుందని, ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమాలతో పాటు ప్రతి మంగళవారం బెల్లంపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వంద పడకల ఆసుపత్రిలో కూడా పెద్ద ఎత్తున అన్నదానం చేస్తున్నారు. పేదలకు దుప్పట్ల పంపిణీ, స్వెట్టర్ల పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలలో భాగంగానే ప్రతి సంవత్సరం కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఏడాది వేసవి వచ్చిన నేపథ్యంలో జాతీయ రహదారిని అనుకుని ఉన్న కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద వరుసగా ఐదవ ఏడాది కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్– రాజేశ్వరి, మేనేజర్ బొద్దున సతీష్, సేవకులు పోతరాజుల తిరుపతి,కాడపాక మహేందర్, తవిద్య, శ్రవిద్య, త్రయక్షర్, మహర్షిత్, బిందు, శ్రావణి, శ్రీనిధి, శ్యామ్, అనిల్ భక్తులు, ప్రయాణికులు, బాటసారులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు.. బహుజనులకు మార్గదర్శకాలు..

- **తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్..**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు బహుజనులకు మార్గదర్శకాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ అన్నారు. బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో బహుజనుల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయ సాధనకు ప్రతీకగా నిలిచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 2న జరుగు ఆయన వర్ధంతి వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని, అందరు ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రభాకర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి కంకటి రాజవీరు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్, మాజీ కౌన్సిలర్లు ముంజాల రవీందర్, పానుగంటి శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా నాయకులు కొండపాక సాంబయ్య, తాటి అశోక్, పులి వేణు, పెరుమాండ్ల తిరుపతి, ముత్యాల రాజబాబు, గండి చిరంజీవి, పాలకుర్తి మధు, జగన్, పంజాల నగేష్, శ్రీధర్, ఏరుకొండ విజేందర్, గుర్రం సంపత్, గట్టు రవీందర్, నరేందర్, బుర్ర రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- **నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి...**



చెన్నారావుపేట, ఏప్రిల్ 2(జనం సాక్షి): రాష్ట్రంలో ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేయడంతో పాటు పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట ఆర్డీవో ఉమారాణిలు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని లింగాపురం గ్రామంలో చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణి పధకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు సన్న బియ్యం అందచేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలకిషన్, తహసిల్దార్ ఫణికుమార్, ఎంపీడీఓ నల్ల శ్రీవాణి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వమే...

- **బిజెపి మండల అధ్యక్షులు దామెరుప్పుల రాజశేఖర్**
- **ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం**

**చెన్నారావుపేట, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డిల సూచనల మేరకు బిజెపి మండల అధ్యక్షులు దామెరుప్పుల రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట బూత్ అధ్యక్షుడు కోరె రాకేష్, మండల సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, మామిడాల రమేష్, దామెరుప్పుల పెద్ద శీను, చిన్న శీను, రాజ్ కుమార్, అమ్రూ నాయక్, లక్ష్మీ నరసయ్య, మరాఠీ ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు





**గణపురం ,ఏప్రిల్ 02 ( జనం సాక్షి) :** గణపురం మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సొసైటీ ఆవరణలో గౌడ సంఘం అధ్యక్షులు మాదాసు రవి గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి జిల్లా కల్లు గీత కార్మిక సంఘము అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచులు నారగాని దేవేందర్ గౌడ్, మోటపోతుల శివశంకర్ గౌడ్, గౌడ సంగం జిల్లా నాయకులు ల్యాదళ్ల సమ్మయ్య గౌడ్ , గుర్రం తిరుపతి గౌడ్, పాలకవర్గ ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు మాజీ సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

**భూపాలపల్లి, ఏప్రిల్ 2 (జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ జయశంకర్ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఈసీ మెంబర్ సంగీ రవి , జిల్లా ఇంచార్జ్ వేల్పుగొండ మహేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు రాజ్ కుమార్ భూపాలపల్లి మండల అధ్యక్షులు బుర్రి కుమారస్వామి మండల ఉపాధ్యక్షులు రేణికుంట్ల సునీల్ టేకుమట్ల మండల అధ్యక్షులు సంగి రవి వర్మ చిట్యాల మండల నాయకులు దేవేందర్ ఘనపూర్ మండల నాయకులు జీడి రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- **పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులు కామర్థపు మురళి**



**బచ్చన్నపేట ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** చేనేత కార్మికులకు కొండంత అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కామర్థపు మురళి అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో పద్మశాలి రాష్ట్ర నాయకులు గుర్రపు బాలరాజు అధ్యక్షతన జరిగినటువంటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల అభ్యర్థన మేరకు సహాయకులకు తిఫ్ట్ ఫండ్ పెంచే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నదని అయన తెలిపారు. త్వరలోనే యారల్ డిపో పోచంపల్లి లో కాని,జనగామలో కానీ ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం నాయకులు మచ్చ నరేందర్, మంగళంపెల్లి కృష్ణమూర్తి, బేతి కృష్ణమూర్తి,గణపురం నగేష్, కుడికాల లక్ష్మణ్,రాపెల్లి వెంకటేష్, మామిడాల పాండు, తడ్కపల్లి విటోభా, కొండా హరికృష్ణ,వల్లాల శ్రీనివాస్, గణపురం వెంకటేష్, పాము రమేష్, వేముల రాములు, గోలి శ్రీహరి, గోలి నర్సింహులు, వేముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తాడిచర్లలో ల్యాబ్ టెక్నీషియన్స్‌లకు సన్మానం



**మల్హర్, ఏప్రిల్ 02(జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఏప్రిల్ 02 న ఈ ఏం టీ జాతీయ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషిన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్హర్ మండల 108 అంబులెన్స్ టెక్నిషియన్ అద్దురి భాస్కర్, తాడిచెర్ల ప్రైమరీ హెల్త్ సెంటర్ ల్యాబ్ టెక్నీషియన్ వర్షిణిప్రియ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సి చైర్మన్ దండు రమేష్, తాడిచర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్సి చైర్మన్ దండు రమేష్ మాట్లాడుతూ ఈరోజు జాతీయ ఎమర్జెన్సీ టెక్నీషియన్ దినోత్సవం సంధర్బంగా టెక్నిషన్స్ గొప్పతనాన్ని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో లో తాడిచర్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య,తాడిచర్ల గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేనం శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి తిర్రి సమ్మయ్య,మాజీ వార్డ్ సభ్యులు కుంట సదానందం ముదిరాజ్, మాజీ వార్డ్ వార్డు సభ్యులు ఆకుల శ్రీనివాస్,రావుల ఆంజనేయులు,మేడగాని చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొమ్మల కట్టయ్య జయంతి వేడుకలు



**చిట్యాల ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు అధ్యక్షతన బొమ్మల కట్టయ్య 81 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య పాల్గొని కట్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, మండల నాయకులు అరెపెల్లి నరసింహారాములు, రాజేందర్ ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సియు భూముల వేలం ఆపాలి : సిపిఎం



**బచ్చన్నపేట ఏప్రిల్ 2 ( జనం సాక్షి) :**హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలంపాటను ఆపాలని ప్రశ్నించిన విద్యార్థుల, సిపిఎం నాయకులపై విద్యార్థి సంఘం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఏత్తివేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందుకు నిరసన కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ కంచా గచ్చిబౌలిలోని 400 ఎకరాల యూనివర్సిటీకి సంబంధించిన భూములను ప్రభుత్వం వేలంపాటను తక్షణమే ఆపి విశ్వవిద్యాలయానికి భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. భూమిలోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశిస్తే పర్యావరణం దెబ్బతింటుందని జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నూతన భవనాలు వసతి గృహాలు కోర్సులు తదితర అనేక అవసరాలకు ఉపయోగపడే భూములను విశ్వవిద్యాలయానికే కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రజల న్యాయమైన డిమాండ్ ను ఆలోచన చేయకుండా ప్రశ్నించిన విద్యార్థులను రాజకీయ పార్టీలను నిరంకుశంతో అణచివేస్తుందని విమర్శించారు. యూనివర్సిటీకి సంబంధించిన భూముల పై ప్రభుత్వం అడుగుపెట్టి అర్హత లేదని అన్నారు. విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను కలుపుకొని దీర్ఘ కాల ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య. భైరగోని బలరాములు. తాడెం రాములు.గోలకొండ ఈదమ్మ. రామగళ్ళఅశోక్. కడకంచి బాలరాజు. మురళి, పొన్నాల రాజవ్వ.మానేపల్లి భూమయ్య. ఎర్ర కనకయ్య, సిద్ధ రాములు.గద్దల ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# సొమ్మొకరిది సోకొక్కరిదిలా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు

● **బిజెపి జిల్లా కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** నర్సంపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లోపట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి గోగుల రానా ప్రతాప్ రెడ్డి. బుధవారం హాజరై మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత రేషన్ ఇస్తున్నటువంటి భారత ప్రధాని నరేంద్ర మోడీ . రేషన్ షాప్ దగ్గర ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు ఆయన తెలిపారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఆర్భాటలు చేస్తున్నట్టుతో. సొమ్మొకరిది సోకొక్కరిది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవర్తిస్తుందని ఆయన అన్నారు రేషన్ బియ్యం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద వస్తున్నట్టు లబ్ధిదారులకు వివరించి నట్లు పేర్కొన్నారు అక్కడ ఉన్న కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని క్లుప్తంగా వివరించే బోర్డును ప్రజలందరూ వీక్షించే విధంగా రేషన్ షాప్ ముందు అమర్చడం జరిగింది. అన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ప్రతి సంవత్సరం తెలంగాణకు 10,000 కోట్ల రూపాయలు ఖర్చు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని, రాష్ట్రంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఐదు కిలోల బియ్యం చొప్పున ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలోకి మాత్రమే ఖర్చు భరిస్తుందని లబ్ధిదారులకు తెలిపినట్లు ఆయన తెలిపారు అంతేకాక రైతుల వద్ద నుండి సేకరించే బియ్యానికి, బియ్యం నింపడానికి సంచులకి, సంచులను కట్టే తాడుకి, రవాణాకి, కూలీలకి కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందని మరియు ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీతో సహా కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది అన్నారు. అలాంటప్పుడు రేషన్ బియ్యం మొత్తం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా చెప్పుకుంటారు అని ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు , జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ ,నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ , దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ , నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ , ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్ , నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్ , జిల్లా కౌన్సిల్ మెంబర్స్ బుద్ధిరెడ్డి ప్రతాప్ రెడ్డి , గంగిడి మహేందర్ రెడ్డి , పొదిల్ల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది ఒక్క కిలో బియ్యం మాత్రమే : బిజెపి మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు

గణపురం, ఏప్రిల్ 02 (జనం సాక్షి) : కేంద్రం ప్రతి ఏడాదికి పదివేల కోట్లరూపాయల ఖర్చు చేస్తు ఒక్కో కిలో కు40 రూపాయలను వెచ్చిస్తున్నదని, ఈ మొత్తం కూడా కేంద్రమే భరిస్తున్నదని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఊర నవీన్ రావు ఒక ప్రకటనలో కోరారు. సన్నబియ్యానికి 10 రూపాయలు మాత్రమే కలిపిన రాష్ట్ర ప్రభుత్వం దీంతో మొత్తం మేమే ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుతుందని ఇవన్నీ స్థానిక ఎన్నికల కోసమే మీరు చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లో విఫలమై ప్రజలను మనసు మార్చడానికి దిగజారుడు చేస్తుందని దుయ్యబట్టారు. ఇక మీ మాయ మాటలు ప్రజలు నమ్మరు రాబోయే కాలంలో స్థానికఎన్నికల్లో కాంగ్రెస్ కనుమరుగైపోతుంది. అని ఆయన అన్నారు.

# సీతక్క చొరవతో దళితవాడలకు మహర్దశ

● **ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ జిల్లా మెంబర్ మురుకుట్ల నరేందర్**



**మంగపేట ఏప్రిల్02 (జనంసాక్షి) :** ఆదివాసి ముద్దుబిడ్డ, పేదల పాలిట పెన్నిధి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, జిల్లా అభివృద్ధికి ప్రధాత మంత్రి ధనసరి సీతక్క చొరవతో మంగపేట మండలానికి ఎస్సీ గ్రాంట్ సుమారు 3కోట్ల 50 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడంతో మండల వ్యాప్తంగా ఉన్న దళితవాడలకు రోడ్ల సౌకర్యం కల్పించడంతో దళితవాడలకు మహర్దశ కలిగిందంటూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ జిల్లా మెంబర్, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ యూత్ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అన్నారు. బుధవారం నరేందర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో నేడు మండల వ్యాప్తంగా దళితవాడలో అంగరంగ వైభవంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో సుమారు 3కోట్ల 50 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం అభినందనీయమని నరేందర్ అన్నారు. మండల ప్రజలు మంత్రి సీతక్కకు ఎప్పటికీ రుణపడి ఉంటామని వారన్నారు.



## చలివేంద్రం ప్రారంభం

**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 02 ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గ్రామ పంచాయ తీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారా యణ ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ సానది రాజు ,గౌడ సంఘం అధ్యక్షుడు బొంగోని యాదగిరి, రామాలయం చైర్మన్ పండగ బద్రి, మారపాక నాగరాజు, సిద్దుల సుదర్శన్, బేతి రత్నాకర్ రెడ్డి, కుసుమ రమేశ్, ఎడమ కట్టమల్లు, రాపాక చంద్ర య్య,అక్కెనపెల్లి సత్యం, గాజుల రాము లు, బానోత్ శ్రీనివాస్, రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి ఐలోని మల్లేశం, గ్రామ కారాబారు సలీం తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కేంద్రంలో సన్నబియ్యం పంపిణీ





**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 02(జనంసాక్షి) : బుదవారం ములుగు జిల్లా కేంద్రం లో రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా సన్న బియ్యంతో భోజనం చేయడం లక్ష్యంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. అనంతరం కల్యాణలక్ష్మి, షాది ముభారాక్ లబ్ధిదారులకు 20 మందికి చెక్కులను మంత్రి అందచేశారు.ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని, డిఎండిసిఎస్ ఓ రాంపతి, తహసిల్దార్ విజయ భాస్కర్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

**ములుగు/వెంకటాపూర్,ఏప్రిల్02(జనం సాక్షి):** వెంకటాపూర్ మండలం కేంద్రం లో రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా సన్న బియ్యంతో భోజనం చేయడం లక్ష్యంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు.అనంతరం కల్యాణలక్ష్మి,షాది ముభారాక్ లబ్ధిదారులకు 36 మందికి చెక్కులను మంత్రి అందచేశారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**మహబూబాబాద్ బ్యూరో , ఏప్రిల్ 02( జనం సాక్షి):** మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసముద్రం, నెల్లికుదురు,ఇనుగుర్తి, గూడూరు, మహబూబాబాద్ పట్టణానికి చెందిన వివిధ గ్రామాలకు సంబందించిన 205 మంది బాధితులకు మంజూరైన యాభై ఆరు లక్షల రూపాయల సీఎం సహాయనిది చెక్కులను మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి అర్హత గల కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.అలాగే బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి లబ్దిదారునికి సహాయం అందేలా అధికారులను కఠినంగా పర్యవేక్షించమని కోరుతున్నానన్నారు. రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సహిస్తున్నామని, అత్యధికంగా రైతు రుణమాఫీ ఈ జిల్లాలోనే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,మాజీ కౌన్సిలర్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్‌వైవి దరఖాస్తుదారులకు ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 02(జనం సాక్షి):** జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్స్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డిపిఎంలు, ఏపీఓలు తదితర అధికారులతో కలిసి రాజీవ్ యువ వికాసం పథకం అమలు, త్రాగునీరు సరఫర, ఎన్ఆర్ఈఆర్జిఎస్, పెన్షన్స్, సేర్ఫ్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ద్వారా జిల్లాలో నిరుద్యోగులైన యువతీ, యువకుల కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి అందరికి తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాలు, ప్రదేశాలలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు పూర్తి గైడ్ చేయుటకు సిబ్బంది నియమించాలని సూచించారు. జిల్లా ప్రత్యేక అధికారులు ఉదయం,సాయంత్రం రాజీవ్ యువ వికాసంపై నివేదికలు సమర్పించాలన్నారు. సంవత్సరం వేసవికాలం యాక్షన్ ప్లాన్ ప్రకారం మున్సిపల్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఎంపీడీవోలు గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రజలకు త్రాగునీరు అందించుటకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, (రెవెన్యూ),లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీర బ్రహ్మచారి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈఓ పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాస్, దేశి రామ్, మండల ప్రత్యేక అధికారులు మరియన్న, సురేష్, శ్రీమన్నారాయణ, విజయనిర్మల, ఇరిగేషన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.